నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

శుక్రవారం 17 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 17, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 12



నర్సాపూర్ సభలో వేదికపై మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్, పక్కన అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**పిల్లుట్ల కాల్వ పూర్తయితే.. కాళేశ్వరం నీళ్లు వస్తాయి..**

- సాగునీరు తీసుకొచ్చే బాధ్యత నేను తీసుకుంటా
- కాంగ్రెస్ హయాంలో మంజీరా, హల్దీవాగులు ఎట్లుండే..
- చెక్‌డ్యామ్‌లు కట్టొద్దని అప్పడు బ్యాన్ చేసింన్రు
- నేడు జీవనదుల్లా మంజీరా, హల్దీ వాగులు
- ఎండాకాలంలోనూ మత్తళ్లు దుంకుతున్న చెక్‌డ్యామ్‌లు

# నర్సాపూర్‌ను వజ్రపు తునక చేస్తా

**సునీతాలక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి**

**మదన్‌రెడ్డికి సముచిత స్థానం కల్పిస్తాం**

- ఇద్దరు కలిసి నర్సాపూర్‌ను మరింత అభివృద్ధి చేస్తారు..
- నర్సాపూర్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు

-లోపలి పేజీల్లో..



సభలో సీఎం కేసీఆర్‌తో మంత్రి హరీశ్‌రావు ముచ్చట్లు..




గురువారం మెదక్ జిల్లా నర్సాపూర్ ప్రజాఆశీర్వాద సభకు హాజరైన అశేష జనం

**'నర్సాపూర్ నియోజకవర్గంలో మీరంతా కష్టపడేటోళ్లు ఉన్నరు.** రైతులు మంచి పంటలు పండించేటోళ్లు ఉన్నరు. ఈ నియోజకవర్గాన్ని వజ్రపు తునకలెక్క తయారుజేస్తా. పిల్లుట్ల కాల్వ పూర్తయితే నేనే వచ్చి కొబ్బరికాయ కొట్టి, సాగునీళ్లు తెస్తా. ఆ బాధ్యతా నేనే తీసుకుంటా.. కాంగ్రెస్ హయాంలో మంజీరా, హల్దీవాగులు ఎట్లుండె.. ఆనాడు మంజీరా, హల్దీ వాగులపై చెక్‌డ్యామ్‌లు కట్టొద్దు అని బ్యాన్ చేసింన్రు. మేము రెండు నదుల మీద 14 చెక్‌డ్యామ్‌లు కట్టినం. ఈ నదులు జీవ నదుల్లా ఉన్నాయి. హల్దీవాగులో కాళేశ్వరం నీళ్లు పోసి పంటల సమయంలో మత్తళ్లు దుంకిస్తున్నాం. దీంతో బ్రహ్మాండంగా పంటలు పండుతున్నాయి. ఆ రోజుల్లో కరెంట్ ఎట్లుండె.. బావుల వద్దకు రైతులు పోతే పాములు, తేళ్లు కరిసి కొంతమంది, కరెంట్ షాక్‌లతో మరికొంత మంది రైతులు చనిపోయింన్రు.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం నాణ్యమైన 24 గంటల కరెంట్ ఇస్తున్నది. దీంతో రైతులకు కరెంట్ రంది తీరింది. రైతులకు సౌలత్ అయ్యింది'.. అని నర్సాపూర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. *- సిద్దిపేట, నవంబర్ 16(నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ మెదక్/ నర్సాపూర్*

దుండగుడి చేతిలో కత్తిపోటుకు గురై దవాఖానలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి చికిత్స పొందుతుంటే, ప్రతి పక్షాల అభ్యర్థులు కనీసం పరామర్శించ లేదని, ఆయనపై మానవత్వం చూపకపోగా సిగ్గులేకుండా విమర్శలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్ ధ్వజమెత్తారు. మిరుదొడ్డి మండలంలో గురువారం మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి తనయుడు పృథ్వీకృష్ణారెడ్డితో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతిపక్ష బీజేపీ, కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు, సంక్షేమ పథకాలు ఆగిపోతాయని, మళ్లీ తెలంగాణ ఆగమవుతుందని ఆయన అన్నారు. సంక్షేమ పథకాలు అందకుండా బీజేపీ నాయకులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. *– మిరుదొడ్డి, నవంబర్ 16*

## బీజేపీ,కాంగ్రెస్ నేతలకు మానవత్వం లేదు

- సంక్షేమ పథకాలు అందకుండా బీజేపీ నేతల కుట్రలు
- కాంగ్రెస్ వస్తే 3గంటల కరెంట్ సరఫరా
- కేసీఆరే హ్యాట్రిక్ సీఎం: మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్
- మిరుదొడ్డి మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కొత్త పృథ్వీకృష్ణారెడ్డి
- పెద్ద ఎత్తున హాజరైన నాయకులు, కార్యకర్తలు

12

**దవాఖానలో ఉన్న కొత్త ప్రభాకర్‌రెడ్డిపై విమర్శలు చేస్తారా?**



మిరుదొడ్డి ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్, చిత్రంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి తనయుడు పృథ్వీకృష్ణారెడ్డి

**కాంగ్రెస్ గ్యారంటీలు మోసపూరితం**

## కాంగ్రెస్‌ను నమ్మితే బతుకులు ఆగం

- సీఎం కేసీఆర్‌ను మరువొద్దు
- బీఆర్‌ఎస్‌కు ఓటేస్తే తెలంగాణ పునర్నిర్మాణం
- పేదల సంక్షేమమే బీఆర్‌ఎస్ ధ్యేయం
- ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పికొట్టాలి
- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి
- ములుగు మండలంలో జోరుగా రోడ్‌షో
- భారీగా తరలివచ్చిన గులాబీ శ్రేణులు, మహిళలు

12



మాట్లాడుతున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి